గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.శంకర్ నారాయణ

**సివిల్ మిస్సిలేనియస్ అప్పీల్ నెం. 89/2015**

తీర్పు: (గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

ప్రతివాది/రెస్పాండెంటు, అతని మనుషులు ప్రతినిధులు, అనుచరులు, మరియు చట్టపరమైన వారసులను, వ్యక్తిగతంగా గానీ, లేక తేది. 25-06-2014. అభివృద్ధి ఒప్పందమునసుసరించు నిర్మాణ సంస్థ మెస్సర్స్ డి.సి.ఎమ్ కన్స్ట్రక్షన్స్, విజయవాడ ద్వారా గాని, షెడ్యూల్ ఆస్థిలో ఎటువంటి నిర్మాణములు చేయుట నుండి నిరోధించుచూ తాత్కాలిక నిషేధాజ్ఞను కోరుతూ సి.పి.సి. ఆర్డర్ 39, రూలు 2 మరియు 7 మరియు సెక్షన్లు 94 మరియు 151 క్రింద, ఆమె వేసిన దరఖాస్తును కొట్టివేస్తూ ఏడవ అదనపు జిల్లా మరియు సెషన్సు న్యాయమూర్తి, విజయవాడ ఓ.ఎస్.నెం. 130/2013లోని ఐ.ఎ.నెం.535/2014 నందు తేది.30-01-2015 నాటి ఉత్తర్వు మరియు డిక్రీ వలన నష్టపడిన అప్పీలుదారు/వాది, సి.పి.సి. ఆర్డర్ 43, రూల్ 1 క్రింద ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు పర్చెను.

2. అప్పీలుదారు/వాది, దావా షెడ్యూల్ ఆస్థి యొక్క విభజన మరియు ప్రత్యేక స్వాధీనము కొరకు పైన చెప్పబడిన దావాను దాఖలు చేసెను. దావా పెండింగులో ఉండగా, ప్రతివాది/రెస్పాండెంట్ అతని మనుషులు, ప్రతినిధులు,చట్టపరమైన వారసులను, వ్యక్తిగతంగా గాని లేక తేది.25-06-2014 నాటి అభివృద్ధి ఒడంబడిక అనుసరించు నిర్మాణ సంస్థ మెస్సర్స్ డి.సి.ఎం. కంస్ట్రక్షన్స్ విజయవాడ ద్వారా గాని షెడ్యూల్ అస్థిలో

ఎటువంటి నిర్మాణములను చేయుట నుండి నిరోధించుటకు, తాత్కాలిక నిషేధాజ్ఞను కోరుతూ, సి.పి.సి. ఆర్డర్ 39 రూలు 2 మరియు 7 మరియు సెక్షన్లు 94 మరియు 151 క్రింద ఆమె ఐ.ఎ.నెం. 535/2014 దాఖలు చేసెను. రికార్డులో ఉన్న సాక్ష్యములను పరిశీలించిన మీదట క్రింది కోర్టు సవాలు చేయబడిన తేది.30-01-2015 నాటి ఉత్తర్వు ద్వారా పేర్కొన్న దరఖాస్తు కొట్టివేయబడినది. అందువలన ప్రస్తుత అప్పీలు.

3. క్రిందటి సంధర్భంలో, వ్యాజ్యం విచారణకు తీసుకున్నప్పుడు, 5వ అంతస్థు వరకు నిర్మాణములు పూర్తియైనాయని, అంతర్భాగం పనులు తప్ప అని, ప్రతివాది/రెస్పాండెంటు తరపు విద్యావంతులైన న్యాయవాది శ్రీ పి.వి.విద్యాసాగర్ నివేదించేను. పేర్కొన్న దావా పరిష్కరించబడు వరకు, తేది.25-06-2014 గల అభివృద్ధి ఒడంబడిక ననుసరించి, అతని వాటాకు కేటాయించబడిన ఫ్లాట్స్ ను ప్రతివాది/ రెస్పాండెంటు అన్యాక్రాంతము చేయరని, ఇంకనూ నివేదించబడినది. దాని యొక్క అమలుతో కూడిన,ప్రతివాది/రెస్పాండెంటు యొక్క ప్రమాణ పత్రమును విద్యావంతుడైన న్యాయవాది కూడా దాఖలు పర్చెను.

4. రెస్పాండెంటు/ప్రతివాది ప్రమాణ పత్రము దాఖలు చేసియుండిన దృష్ట్యా,రెస్పాండెంటు/ప్రతివాది యొక్క ప్రమాణ పత్రమును రికార్డులోనికి ప్రవేశపెట్టుచూ, అప్పీలుదారు/వాది యొక్క విద్యావంతులైన న్యాయవాది శ్రీ పి.ఆర్.ప్రసాద్, అప్పీలును పరిష్కరించవలెనని కోరెను.

5. 5వ అంతస్థులో అంతర్భాగపు పనులు తప్ప, 5వ అంతస్థు మరియు ఆ పైన ఎటువంటి తదుపరి నిర్మాణము చేపట్టననియు, మరియు తేది.25-06-2014నాటి అభివృద్ధి ఒడంబడిక ప్రకారం అతని వాటాకు వచ్చు ఫ్లాట్లను అన్యాక్రాంతము చేయనను, ప్రతివాది/రెస్పాండెంటు యొక్క అదనపు బాధ్యత వహించిన వాంగ్మూలమును రికార్డులోనికి

స్వీకరించుచూ, మరియు పేర్కొన్న నివేదన దృష్ట్యా సివిల్ మిస్లేనియస్ అప్పీలును పరిష్కరించుట సముచితమేనని మేము భావించుచున్నాము.

6. దావా–షెడ్యూల్ ఆస్థిలో నిర్మాణం పూర్తి అయినందు వలన, మరియు దావా 2013న సంవత్సరమునకు చెందినందు వలన, క్రింది కోర్టుకు ఓ.ఎస్.నెం.130/2013ను ఎంత వీలైతే అంత త్వరితంగా ముఖ్యంగా నేటి నుండి ఆరు నెలల కాల వ్యవధిలో పరిష్కరించుటకు ఆదేశించుట సముచితమని మేము తలచుచూన్నాము.

7. పై ఆదేశములకు లోబడి ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినది. ఆక్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఆర్. సుభాష్ రెడ్డి.

న్యాయమూర్తి, ఎ.శంకర నారాయణ.

తేదీ.20.07.2015.